




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
మంగళవారం | 29 ఏప్రిల్ 2025


## రైతుల ప్రయోజనాలే కూటమి లక్ష్యం

**బర్లి సమస్యపై మంత్రి అచ్చెన్నతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ**

**ఇప్పటికే సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఏలూరి**

**అవసరమైతే ప్రత్యక్షంగా కొనుగోలు చేస్తామని హామీ**



సూర్యప్రతినిధి, ఒంగోలు

బర్లి పొగాకు రైతుల సమస్యలపై రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడుతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. సోమవారం వ్యవసాయ శాఖ మంత్రి కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి కలిసి పొగాకు సమస్య తీవ్రతను వివరించారు. పొగాకు రైతులు సరైన ధర లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతాంగానికి న్యాయం చేసేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతాంగానికి అండగా నిలవాలని మంత్రిని కోరారు. ప్రతి ఏడాది నల్లబర్లి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాణిజ్య పంటగా భావించే పొగాకు ఎకరానికి లక్షన్నర పెట్టుబడి వెచించి సాగు చేశారన్నారు. పొగాకు రైతుల సమస్య తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్య పరిష్కారానికి ముందడుగు వేశారు. పొగాకు కంపెనీలతో సమావేశానికి నడుం బిగించారు. మంగళవారం సెక్రటేరియట్‌లో పొగాకు కంపెనీల ప్రతినిధులతో

మిగతా 3లో

# మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

- వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సహాయం
- మత్స్యకారుల కుటుంబాల అభివృద్ధికి పథకాలు అమలు
- పాలక ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి
- చెక్కుల పంపిణీలో మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా



సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : మత్స్యకారుల సంక్షేమానికి, వారి ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సోమవారం సింగరాయకొండ మండలం పాకల పల్లెపాలెంలో నిర్వహించిన బ్యాంకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో 20 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. కొండపి నియోజకవర్గంలో 1556 మంది మత్స్యకారులకు రూ.3.11 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలుగుతున్నట్లు మంత్రి చెప్పారు. సింగరాయకొండ మండలంలో 1465 మంది, టంగుటూరు మండలంలో 91 మంది మత్స్యకారులకు 20వేల రూపాయలు చొప్పున లబ్ధి కలుగుతున్నట్లు తెలిపారు. గతంలోనూ మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. వేట సమయంలో చనిపోతే ఐదు లక్షల రూపాయల చంద్రన్న బీమా అందించామని , సబ్సిడీపై మోపెడ్లు, ఆటోలను ఇచ్చామని అన్నారు. 2014-19 కాలంలో మూడు తుఫాను షెల్టర్లను నిర్మించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు కూడా మత్స్యకారుల సంక్షేమానికి, వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. పోతయ్య పాలెంలో బీచ్ రోడ్డును రెండు నెలల్లో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తీర ప్రాంతాల్లోని గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఫిష్ డ్రయింగ్ ప్లాట్ఫారాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. బీసీ కార్పొరేషన్ రుణాలలో ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పాకలకు రామతీర్థం మంచి

మిగతా 3లో

## 'విజన్ ప్లాన్' రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ అన్సారియా




3 లో...

## నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ జె.వెంకటమురళి



3 లో...

## 2న మోడి పర్యటనను విజయవంతం చేయాలి

**రాజధాని పున:నిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి**

**అమరావతికి పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో తరలిరావాలి**

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ క్యాడర్‌కు పిలుపు**






ఒంగోలు, మేజర్‌న్యూస్: అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభానికి మే 2న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ప్రధాని మోదీ పర్యటనపై సోమవారం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ప్రధాని పర్యటనను జయప్రదం చేసెందుకు చేపట్టాల్సిన చర్యలపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించేదుకు వస్తున్న ప్రధాని బహిరంగసభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా చూడాలని నాయకులను కోరారు. సభకు వచ్చే ప్రజలకు ఏ విధమైన

మిగతా 3లో

## సబ్‌స్టేషన్ నిర్మాణంతో రైతులకు ఎంతో మేలు

**శంకుస్థాపనలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి**

**త్వరితగతిన సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశాలు**

**చుట్టుపక్కల ప్రాంతాల్లో లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మన్నేటికోట పంచాయతీలో 33/11 కె.వి.నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ త్వరితంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తొలగించేందుకు శ్రమిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవను ఆయన ప్రశంసించారు. ఎంపీ మాట్లాడుతూ సబ్ స్టేషన్ పూర్తయితే చుట్టుపక్కల గ్రామాలకు నిరవధిక విద్యుత్ సరఫరా లభిస్తుందని, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, రైతులకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన మౌలిక సదుపాయంగా మారుతుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో 4 సబ్‌స్టేషన్‌లకు అనుమతులు లభించాయని వాటిలో మొదటి విడతగా ఉలవపాడు మండలం మన్నేటి కోటలో శంకుస్థాపన నిర్వహించామని

మిగతా 3లో



# అర్జీదారుల సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ప్రజల సంతృప్తి మేరకు పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. జిల్లాలో పబ్లిక్ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు చెప్పారు. జిల్లాలో పబ్లిక్ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన పెన్షన్లు, గృహాలు, ఇంటి పట్టాలు, బ్యాంకు రుణాలను మంజూరు చేయాలని అధికారులకు చెప్పారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు రుణాలు అందించడానికి 12,500 పాడి గేదెల పెంపకం యూనిట్లు మంజూరు లక్ష్యం ఉందని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజె దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి టి. పరంధామ రెడ్డి పాల్గొన్నారు.

## అర్జీదారులకు మజ్జిగ పంపిణీ



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు జిల్లా నలుమూలల నుంచి వచ్చే అర్జీదారులకు వేసవికాలం ఎండలు అధికంగా ఉన్న కారణంగా ఉచిత మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు. ఈ సందర్భంగా వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవిలో పెరిగిన ఎండల తీవ్రత దృష్ట్యా జిల్లాలో నలుమూలల నుండి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆర్గనైజేషన్ సభ్యుల సాయంతో ఉచిత మజ్జిగ చలివేంద్రం పంపిణీ ఏర్పాటు చేశామన్నారు. వేసవికాలం మూడు నెలల పాటు ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయం నందు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం కార్యదర్శి బత్తుల సురేష్ వారి సందేశాన్ని తెలిపారు. కోశాధికారి జోగి సువర్ణ రాజు, సభ్యులు తన్నీరు గోపి, బొగ్గవరపు శివ, పవన్, బండ్రెడ్డి అంకమ్మ రావు, భీమా కోటేశ్వరరావు, శ్రీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరాల ప్రారంభోత్సవ వేడుకలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు శాఖ గ్రంథాలయం లో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా టీడీపీ మండలాధ్యక్షులు మైనేని మురళీకృష్ణ హాజరై సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.తదుపరి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి రోజు విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయనికి వచ్చి వేసవి శిక్షణా శిబిరములకు హాజరై జ్ఞానం పెంపొందించుకోవాలని,గ్రంథాలయాల వేసవి విజ్ఞాన శిబిరాలలో చదువుతో పాటు ఆటలు,పాటలు,యోగ,స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తారని వాటిని ఉపయోగించుకొని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.కొల్లూరు శాఖా గ్రంథాలయ అధికారి వై. రాంబాబు మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరాలు ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు జరుగు కార్యక్రమానికి విద్యార్థినీ విద్యార్థులు హాజరై వేసవి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సూచించారు.

## నూతన బోర్లు ఏర్పాటు: రవికిరణ్మయి చెన్నయ్య



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వేసవి దృష్ట్యా గ్రామంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా నూతన బోర్లను ఏర్పాటు చేస్తున్నట్లు భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి చెన్నయ్య తెలిపారు.సోమవారం ఆమె మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామంలో తహసిల్దారు కార్యాలయం ఎదురుగా ఆంజనేయస్వామి గుడి వెనుక మరియు పోలీస్ స్టేషన్ పక్కన డైరెక్ట్ గా మంచినీటి సరఫరా చేసే పంపింగ్ బోర్లు ఫిల్టర్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.భూగర్భ జలాలు తగ్గినందున మరియు వేసవికాలం దృష్ట్యా ప్రజల మంచినీటి సమస్యలు తీర్చుటకు వాటి స్థానంలో కొత్తగా ఫిల్టర్ పాయింట్లు బోర్లు వేసే పనులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఫిల్టర్ పాయింట్లు,బోర్లు పనులు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి టీవీ సీరియల్స్ అవరోధం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలు గు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి టీవీ సీరియల్స్ సోషల్ మీడియా తది తర సాధనాలు నిరోధాన్ని కలిగిస్తున్నా యని ప్రముఖ తెలుగు చలనచిత్ర నటులు ఉప్పలూరి సుబ్బరాయ శర్మ అన్నారు. మం డలంలోని పల్లెకోన గ్రామంలో నిర్వహిస్తున్న పరుచూరి రఘుబాబు జాతీయ స్థాయి ఆహ్వాన నాటికల పోటీలకు విచ్చేసిన సుబ్బరాయ శర్మ మాట్లాడుతూ గతంలో లాగా తెలుగు చలనచిత్ర పరిశ్రమకు పూర్వ వైభవం రావాలంటే ప్రేక్ష కులలో చైతన్యం రావాలని ఆయన కోరారు. కొన్ని ప్రాంతాలలో థియేటర్లను కళ్యాణ మండపాలుగా మార్చడం జరుగుతున్నదని,కొన్ని థియేటర్లను నిర్మూలిస్తున్నట్లు తెలిపారు.దీనికి కారణం ప్రేక్షకులలో ఆదరణ తగ్గటమే ఇందుకు నిదర్శనం అన్నారు.రానున్న రోజుల్లో తెలుగు చలనచిత్ర పరిశ్రమ పురోభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇప్పటివరకు 200 సినిమాలకు పైగా నటించడం జరిగిం దన్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు సినిమాలో నటిం చాలని ఆయన పేర్కొన్నారు.మజాకా సినిమాలో చేస్తున్నట్లు సుబ్బరాయశర్మ తెలిపారు.

## బండ్లమ్మ తల్లి వార్షిక తిరునాళ్ల మహోత్సవం



పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగలముఖి బండ్లమ్మ అమ్మవారి వార్షిక తిరునాళ్ల మహోత్సవములు ఈ నెల 30 నుండి మే 5 వరకు అత్యంత వైభవపేతముగా జరపటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని. ఈ ఉత్సవాలలో చందోలు, కుంచెలవారిపాలెం, తూర్పు పాలెం, భవనంవారిపాలెం, చోడిపాలెం, సంగు పాలెం, కోడూరు గ్రామముల నుండి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించుట జరుగును ఆయా గ్రామముల భక్తుల స్వాగతములతో అమ్మవారు పావనము ఘటము రూపంలో ఆ గ్రామములలో ఊరేగింపుగా పసుపుకుంకుమలు సద్ది నివేదనలు స్వీకరించబడును మే3తారీకు అమ్మవారి ప్రాచీన బంగారు ఆభరణములు బ్యాం కు నుండి ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి అలంకరింపబడునని ఆది వారము మొక్కుబడులు, సద్ది నివేదనలు జరుగునని ఐదో తారీకు సోమవారం బగలముఖి జయంతి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయని ప్రతిరోజు విశిష్ట పూజా కార్యక్రమాలు విశేష అలంకరణలు జరుగునని భక్తులు వేసవికాలం దృష్టిలో పెట్టుకొని అమ్మవారి దర్శనానికి విచ్చేయవలసి ందిగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కోరారు.

## నాటకోత్సవాల కథనాలను చదువుతున్న పరుచూరి వెంకటేశ్వరరావు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలోని పల్లెకోన గ్రామంలో ఆదివారం నుండి ప్రదర్శన కావించబడుతున్న పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాటకోత్సవాల కథనాలను నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమైన కథనాలను పరుచూరి వెంకటేశ్వరరావు సోమవారం ఆసక్తిగా పఠనం చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడు తూ ప్రతి ఏటా ఈ నాటకో త్సవాల ప్రదర్శనల వివరాలు, దృశ్యాలను పాఠకులకు ప్రతినిత్యం అం దిస్తున్న" నేటి సూర్య" దిన పత్రిక యాజమాన్యాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. అలాగే ఈ నాటకోత్సవాలను ఈ చుట్టు పక్కల గ్రామాల వాసులందరూ కూడా తిలకించి కళాకారులను ప్రోత్సహించాల్సిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో వేజెండ్ల బసవపున్నారావు (పెద్దబ్బా యి), వేజెండ్ల శ్రీరామ ప్రసా ద్,పరు చూరి వ్యక్తిగత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ నిర్వహించిన అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం అడిషనల్ ఎస్పీ టి పి విఠలేశ్వర్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించారు. వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి, నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకోని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యల పై 44 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో పి.జి.ఆర్. ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మట్టి టిప్పర్‌ను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

### ముగ్గురు ప్రయాణీకులకు గాయాలు





అద్దంకి, మేజర్‌న్యూస్: హైదరాబాద్ నుంచి కందుకూరు వెళుతున్న ట్రావెల్స్ బస్సు.. నామ్ రహదారిపై చిన్నకొత్తపల్లి మలుపు తిరుగుతున్న మట్టిటిప్పర్ ను ఢీకొట్టిన సంఘటనలో ముగ్గురు ప్రయాణీకులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన సోమవారం ఉదయం ఐదు గంటల సమయంలో చోటు చేసుకుంది. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు కందుకూరు సమీపం లోని కామేపల్లి వెళ్లే ట్రావెల్స్ బస్సు హైదరాబాదు నుంచి కందుకూరు వెళుతున్నది. వెంపరాల కొండ నుంచి గ్రావెల్ నింపుకున్న టిప్పర్ లారీ చిన్నకొత్తపల్లి మలుపు వద్ద 'యూ' టర్న్ తీసుకుని అద్దంకి వైపు తిరుగుతుంది. ఆ సమయంలో వెనుకగా ప్రయాణిస్తున్న ట్రావెల్స్ బస్సు ముందు భాగాన్ని టిప్పర్ ఢీకొనడంతో పెద్దప్రమాదం జరిగింది. ఢీకొన్న గ్రావెల్ టిప్పర్ రోడ్డుకు అడ్డంగా పడిపోవటం, బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలు కావటం వెంట వెటనే జరిగాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను నేరుగా ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది ప్రయాణీకులు ఉండగా గాయపడిన వారిలో మద్దిపాడుకు చెందిన శామ్యూల్ కాలికి తీవ్రగాయాలు కాగా, చీమకుర్తికి చెందిన జీ. అనూష, కొండేపికి చెందిన జీ శైలజలు స్వల్పంగా గాయపడ్డారు.

# ఉపాధి పనులపై ఇంటింటి ప్రచారం: ఎంపిడివో సింగయ్య



అద్దంకి, మేజర్‌న్యూస్: ఉపాధి పందులపై అవగాహన కల్పించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి సింగయ్య అన్నారు. మండలంలోని ఐదు గ్రామ పంచాయితీలలో(ధేనువకొండ, పేరాయ పాలెం, వేలమూరిపాడు, ఉప్పలపాడు, గోపాలపురం) ఉపాధి పనికి చాలా తక్కువ మంది హాజరవుతున్నారు. ఈ పంచాయితీలలో కనీసం 100 మంది కి తగ్గకుండా పని కల్పించటం కోసం లక్ష్యంగా నిర్దేశించు కోవడం జరిగింది. ఈ గ్రామాలకు సంబం ధించి ఇంకా ఎవరైనా పని కావాలనుకునే వారు ఉంటే వెంటనే ఎంపీడీవో ను సంప్రదించాలన్నారు. అన్ని గ్రామాల లో కూడా ఉపాధి పని కావాలని కోరుకునే వారు ముఖ్యంగా యస్సీ మరియు యస్టీ కుటుం బాల వారు యంపీడీఓ ను సంప్రదించి నట్లయితే వెంటనే పని కల్పించటం జరుగుతుందన్నారు. ఇప్పటికే మండలం లోని వివిధ గ్రామాలలో 4300 మంది కి పని కల్పించడం జరుగుతుందనీ, అత్యధి కంగా ధర్మవరం గ్రామపంచాయితీలో 320 మంది, శంఖవరప్పాడు గ్రామపంచాయితీలో 300 మంది ఉపాధి పొందుచున్నారని తెలిపారు. బొమ్మనంపాడు, సింగరకొండపాలెం, చినకొత్తపల్లి, గోవాడ పంచాయతీ లలో లక్ష్యం పైబడి పని కల్పిస్తున్నట్లు ఎంపీడీవో సింగయ్య తెలిపారు.




## మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి** నీళ్లు తీసుకురావడంపై దృష్టి సారిస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పాకలను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. అనంతరం తీర ప్రాంతంలోని కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రిను, కలెక్టర్‌ను స్థానికులు ఘన స్వాగతంతో ర్యాలీగా తీసుకువెళ్లారు. మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, సింగరాయకొండ ఎంపీడీవో జయమణి, తహసీల్దార్ రవి, టంగుటూరు తహసిల్దార్ ఆంజనేయులు, స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, పరిసర గ్రామాల మత్స్యకార కాపులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 2న మోడీ పర్యటనను విజయవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి** ఇబ్బందులు లేకుండా ఆహారం, తాగునీరు ఏర్పాటు చేస్తాను అన్ని తెలిపారు. సభకు హాజరయ్యే ప్రజలకు బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గం నుంచి సుమారు 5 వేల మంది తగ్గకుండా వెళ్ళాలి అన్ని దామచర్ల పేర్కొన్నారు. సభకు ప్రజలను తీసుకువెళ్లే వాహనాల్లో అందరికీ సరిపడా తాగునీరు, ఆహారం ఉంచాలని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుబ్బారెడ్డి, మేయర్ గంగాడ సుజాత, పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్స్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సబ్‌స్టేషన్ నిర్మాణంతో రైతులకు మేలు

**మొదటి పేజీ తరువాయి** మిగిలిన 3 సబ్‌స్టేషన్‌లు త్వరలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మన్నేటికోట ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు మామిడి, సపోటా తోటలపైనే ఆధారపడి జీవిస్తున్నారని వారికి గతంలో విద్యుత్ లోవోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు. సబ్ స్టేషన్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజిత, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ కట్టా వెంకటేశ్వర్లు, డివిజన్ ఇంజనీర్ నాగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనాలే కూటమి లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** సమావేశం ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి అధికారులు ఆదేశించారు.

**ఆందోళన వద్దు అండగా ఉంటాం: ఎమ్మెల్యే ఏలూరి**

నల్లబర్లి పొగాకు రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. రైతులకు సరైన ధర అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. మంత్రి అచ్చెన్నకు పొగాకు రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించినట్లు వెల్లడించారు. ప్రతి రైతు వద్ద పంటను కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులెవ్వరు ఆందోళన పడాల్సిన పనిలేదని ప్రభుత్వం పొగాకు కంపెనీలతో సమావేశం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. రెండు మూడు రోజుల్లో పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.

# 'విజన్ ప్లాన్' రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా రూపొందించాలి

### స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ స్థాయి పరిస్థితులను, వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటికి తగ్గట్టుగా సృజనాత్మకంగా ఆలోచించి, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందేలా నియోజకవర్గ స్థాయి విజన్ ప్లాన్‌ను రూపొందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సూచించారు. సోమవారం ఒంగోలు లోని ఎన్జిఓ హోమ్‌లో స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా నియోజక వర్గాల విజన్ డాక్యుమెంట్ రూపకల్పన, ముఖ్య నిర్దేశిత లక్ష్యాలపై ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు సంబంధించి ఏర్పాటు చేసిన వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా జిల్లా విజన్ ప్లాన్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేయుటకు అవసరమైన శిక్షణ ఇచ్చుటకు ఈ రోజు వర్క్ షాప్‌ను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఒక నియోజకవర్గంలో రానున్న సంవత్సరాల కాలంలో ఏ సెక్టార్‌లో






అభివృద్ధి, వృద్ధి రేటు ఎలా ఉంటుంది, వాటిని ఎలా అభివృద్ధి చేయాలన్న అంశాలపై నియోజక వర్గాల వారీగా యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా నియోజక వర్గాల యాక్షన్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పది సూత్రాలను ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకుని అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ వర్క్ షాప్‌లో ప్రభుత్వం నిర్దేశించిన పది సూత్రాలతో పాటు ప్రైమరీ, సెకండరీ, సర్వీస్ తదితర వివిధ సెక్టార్లపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయి పరిస్థితులను, వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటికి తగ్గట్టుగా సృజనాత్మకంగా ఆలోచించి, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందేలా నియోజకవర్గ స్థాయి ప్రణాళికలను రూపొందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ వర్క్ షాప్‌లో ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల సిపిఓలు వెంకటేశ్వర రావు, రఘురామయ్య, ప్లానింగ్ డిపార్ట్మెంట్ సలహాదారు సీతాపతి, రెండు జిల్లాలకు చెందిన నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, సివిఎపి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి వంద కుటుంబాలు చేరిక

### మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో పార్టీ తీర్థం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతుగా మండలంలోని బద్దిపూడి నుంచి పారిశ్రామికవేత్త కూనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వంద కుటుంబాలకు పైగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో సోమవారం తెలుగుదేశం పార్టీలో



చేరారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటిరవి కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని నమ్మి గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారని పేర్కొన్నారు. రాఘవ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు పార్టీలో చేరుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కూనం బ్రహ్మానందరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

### సమస్యల పరిష్కారంలో అలసత్వం వీడాలి

### ఎమ్మెల్యే డాక్టర్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఉద్యోగులకు ఆదేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించవద్దని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సచివాలయ సిబ్బందికి సూచించారు. సోమవారం సాయంత్రం గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో పట్టణంలోని సచివాలయాల సిబ్బందితో ఏర్పాటు చేసిన



సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వారి అవసర నిమిత్తం సచివాలయం వచ్చినప్పుడు వారికి తగిన సూచనలు ఇస్తూ వారి దరఖాస్తును సకాలంలో పరిష్కారం చేసి వారికి అందచేసే విధంగా జవాబుదారీ తనంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి నిష్పక్షపాతం లేకుండా అర్హులకు లబ్ది జరిగే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ పరిశీలకులు సుధాకర్ రెడ్డి, గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమీషనర్ ఐ. శ్రీనివాసులు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మరియు పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, సచివాలయ సిబ్బంది, పట్టణ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్


బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్ యు.జి 2025)ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు సూచించారు. సోమవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నీట్ యూజీ 2025 జిల్లా స్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం ను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ యుజి ప్రవేశ పరీక్షను మే 4న నిర్వహించబడునని అన్నారు. జిల్లాలో చీరాల నందు గల యార్లగడ్డ అన్నపూర్ణమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తారని అన్నారు. ఈ పరీక్షకు మొత్తం 416 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరుగుతుందని, ఉదయం 11 గంటల నుండి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో, పరీక్ష రాసే ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరిగే ప్రాంతంలో 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల దగ్గర ఎటువంటి నిషేధిత వస్తువులు ఉండకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు ఆదేశించారు. నీట్ యూజీ 2025 పరీక్షలు సవ్యంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరిపేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, కేంద్రీయ విద్యాలయ ప్రధానోపాధ్యాయులు, నీట్ యూజీ నోడల్ అధికారి మృదుల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ స్నేహలత, యార్లగడ్డ అన్నపూర్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు మురళి తదితరులు పాల్గొన్నారు.



# రాజధాని శంకుస్థాపనకు పార్టీ శ్రేణులు తరలిరండి: ఎమ్మెల్యే



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్ : అమరావతి రాజధాని నూతన నిర్మాణంలో భాగంగా శంకుస్థాపనకు విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని వేమూరు ఎమ్మెల్యే ఆనందబాబు పిలుపునిచ్చారు. సోమవారం వేమూరులోని శ్రీ లక్ష్మీ గణపతి కళ్యాణ మండపంలో నియోజకవర్గ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి నిర్మాణాన్ని గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విధ్వంసం చేసిందన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతులు భూమిని అందించారని గుర్తు చేశారు. రాజధాని రైతులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేసిందని అదేవిధంగా రాజధాని నిర్మాణాన్ని పూర్తిగా అటకెక్కించిందన్నారు. జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలనను ప్రజలు గుర్తించి గత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో అమరావతి రాజధాని పునర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని ఆనందబాబు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిశీలకులు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ అమరావతి రాజధాని శంకుస్థాపన కోసం వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గంలో నుంచి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో రావాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అమరావతిలో నూతన రాజధాని నిర్మాణం దేశంలోనే అత్యున్నత రాజధానిగా నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు అధిక సంఖ్యలో రావాలన్నారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి గంగాధర్, మండల పార్టీల అధ్యక్షులు దండే సుబ్బారావు,మైనేని మురళీకృష్ణ,వాకా శేషుబాబు, ఎల్లారెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, శివారెడ్డి,అమ్మిశెట్టి కిషోర్, దొప్పలపూడి సుధాకర్,షేక్ అనీఫ్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహిద్దాం: మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద చేపట్టనున్న మహా కుంభాభిషేకాన్ని ఘనంగా నిర్వహిద్దామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆలయ సహాయ కమిషనర్ ఎం తిమ్మానాయుడు ఆధ్వర్యంలో వేదపండితులు వంగల హరిశంకరావధాని, ప్రధానార్చకులు కోట లక్ష్మీనారాయణ, అర్చకులు ఎన్ఎస్ఆర్. ఆచార్యులు, కోట గిరిధర్ కిషోర్ లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను సోమవారం ఉదయం ఆయన ఇంటి వద్ద కలిశారు. మహా కుంభాభిషేకం కు సంబంధించి గోడపత్రిక,ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. మే నెల 14 నుంచి 19 వరకు ఆలయం వద్ద క్రమం తప్పకుండా పూజా కార్యక్రమాలు ఉంటాయని, 19వ తేదీ శృంగేరీ పీఠాధిపతులు, ద్వారకాతిరుమల పీఠాధిపతుల సమక్షంలో వందలాది రుత్విక్కు, అర్చకులు, వేదవిద్యార్థుల సమక్షంలో కుంభాభిషేకం జరుగుతుందని వేదపండితులు వివరించారు. కాగా వార్షిక తిరుణాళ్ల సందర్భంగా ఆలయం వద్ద జరిగిన సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు క్షేత్రాభివృద్ధికి సంబందించిన వినతిపత్రాన్ని ఆయనకు అందించారు. తక్షణం అంచనాలు తయారు చేయాల్సిందిగా సంబంధిత సిబ్బందిని మంత్రి ఆదేశించారు.

## రేపు గాయత్రి శక్తి స్థూపం ఆవిష్కరణ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: 24 లక్షల గాయత్రి మహామంత్రలేఖన శక్తి స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరుగుతుందని నిర్వాహకులు బోలగాని రఘునాదబాబు అన్నారు. కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామంలో నిర్మించిన గాయత్రి స్థూపం ఆవిష్కరణ సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాదబాబు మాట్లాడుతూ కలశ యాత్ర,గాయత్రి మహా యజ్ఞం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాతా లీలా ప్రసాద్,వాకా వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటన జయప్రదం అయ్యేలా కృషి చేయాలి: విజయానంద్



బాపట్ల, మేజర్‌న్యూస్: అమరావతిలో ప్రధానమంత్రి మోదీ పర్యటన జయప్రదం అయ్యేలా కృషి చేయాలని ఏపీ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ తెలిపారు. రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సోమవారం వీక్షణ సమావేశం నిర్వహించారు.రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాన భారత ప్రధానమంత్రి హాజరు కానున్న నేపథ్యంలో ప్రజలు హాజరయ్యేందుకు ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి అన్నారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి హాజరయ్యేందుకు బాపట్ల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు సిద్ధమవుతున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సిఎస్ కు తెలిపారు. పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏఎన్ఎం లేదా ఆశ కార్యకర్తలు, సచివాలయాల సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సెర్ప్ సీఈవో వీర పాండ్యన్, జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: మే 2వ తేదీన అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి మే 2న రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారని, ఆ పర్యటనను కూటమి నాయకులు విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామీణ పరిశ్రమ కార్పొరేషన్ చైర్మన్ కేకే చౌదరి పిలుపునిచ్చారు. సోమవారం టీడీపీ కార్యాలయం లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ లు సమీక్షా సమావేశం నిర్వహించారు. జనసమీకరణ, వాహనాల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా భావిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గతంలో మోదీ పర్యటనలకు మించి విజయవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రధాని మోదీ పర్యనకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మే 2న రాజధాని అమరావతిలో లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు ప్రధాని మోదీ చేతుల మీదుగా మరోసారి కూటమి ప్రభుత్వం అమరావతి 2.0 కు శ్రీకారం చుట్టిందన్నారు. అమరావతి రాజధాని ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించబోతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయని అన్నారు. జగన్ రెడ్డి నిర్వాకం వల్ల 2 లక్షల కోట్ల రూపాయల విలువైన 130 పరిశ్రమలు, ప్రఖ్యాత వ్యాపార, విద్యాసంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలి పోవడంతో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారని ఆరోపించారు. రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ఆధ్వర్యంలో ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా కుంభాభిషేకం ఆహ్వాన పత్రికలు పంపిణీ





అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాతి ముఖమండపం నిర్మాణం పూర్తి అయింది. మే నెల 19వ తేదీ ఆలయ పునఃప్రారంభం గావించనున్నారు. ఈకార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పీఠాధిపతులు హాజరు కానున్నారు. రాష్ట్రమంత్రులు గొట్టిపాటి రవికుమార్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, జిల్లాలోని పలువురు శాసనసభ్యులు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వానపత్రి పంపిణీ సోమవారం ప్రారంభించారు. మంగళ వాయిద్యముల నడుమ ఆలయ అధికారులు అర్చకులు కలసి తొలి ఆహ్వానాన్ని క్షేత్రపాలకులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఉంచారు. అనంతరం గ్రామదేవత పోలేరమ్మ దేవస్థానంలో ఉంచి రెండు ఆలయాలలోనూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. సహాయకమిషనర్ ఎం. తిమ్మానాయుడు దంపతులు, అర్చకులు, రెండు దేవాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ రవీంద్రారెడ్డి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు పోలీసులు నడుం బిగించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో ప్రకాశం జిల్లా బేస్తవారిపేట పట్టణ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై శనివారం స్థానిక ఎస్ఐ రవీంద్రారెడ్డి విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. అక్రమ మద్యం, గంజాయి, సమాజానికి హాని చేసే పదార్థాల తరలింపు వంటివి అరికట్టేందుకు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.



## అన్నా మా కూతురు పెళ్లికి రండి

### సీఎంకు పెళ్లి పత్రిక అందజేసిన కోటపాటి జనార్ధన్

పామూరు, మేజర్‌న్యూస్: తన కుమార్తె వివాహానికి హాజరు కావాలని పామూరు మండలంలోని బొట్లగూడూరు గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు నవ్యాంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు. సోమవారం అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో కోటపాటి జనార్దన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. వచ్చేనెల 10న తమ ద్వితీయ కుమార్తె డాక్టర్ లక్ష్మీ వివాహం విజయవాడ నగరంలోని ఎ ప్లస్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాట్లు చేసినట్లు కోటపాటి జనార్దన్ రావు సీఎం నారా చంద్రబాబునాయుడుకి వివరించారు. వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

## పాకిస్తాన్ పౌరులు దేశం వీడండి: ఎస్పీ తుషార్‌డూడి



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎవరైనా పాకిస్థానీయులు నివాసం ఉంటుంటే తక్షణం దేశం వదిలి వెళ్లాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి ఘటన వలన భారత్ పాక్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో భారతీయ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పాకిస్తాన్ జాతీయుల వీసా లను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినందున పాకిస్తాన్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో పాకిస్తానీయులు అధికారికంగా ఎవరు లేరని ఎవరైనా అక్రమంగా ఉన్నట్లయితే వెంటనే దేశం వదిలి వెళ్లాలని ఎస్పి తెలిపారు. లేనియెడల వీసా నిబంధనలు ఇతర చట్ట ఉల్లంఘనల కింద కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ కోణాలలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ వర్గాలు ఆరా తీస్తున్నాయన్నారు. తక్షణ వీసాలు, వ్యాపారం, సినిమా, జర్నలిజం, రవాణా, సమావేశాలు, పర్వతారోహణ, విద్యార్థి, సందర్శన(విజిటర్స్), బృంద పర్యటనలు(గ్రూప్ టూరిస్ట్), యాత్రిక (పిలిగ్రిమ్స్), పాకిస్తాన్ దేశీ యాత్రిక బృంద వీసాలు వంటి వాటిపై ఎవరైనా జిల్లాలో ఉంటే తక్షణం దేశం విడిచి వెళ్లాలని ఎస్పీ తెలిపారు. పాకిస్తాన్ వీసాలతో ఎవరైనా అక్రమంగా నివసిస్తుంటే అట్టి వారి పైన, అటువంటి వారికి ఆశ్రయం ఇచ్చిన వారిపైనా చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా పాకిస్తానీ యులు ఉన్నట్లు తెలిస్తే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని తెలిపారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అమరావతి

## మే 2న అమరావతిలో మోడీ సభకు తరలిరండి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ





దర్శి, మేజర్‌న్యూస్ :తెలుగువారి ఆత్మ గౌరవనికి ప్రతీక అమరావతి అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఆమె నివాసంలో సోమవారం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ కార్యకర్తల సమావేశంలో మోడీ సభకు దర్శి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజానీకం హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ అమరావతి పునర్నిర్మాణ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేయుచున్న సందర్భంగా జరుగుతున్న బహిరంగ సభకు విశేష ప్రజానీకం తరలిరావాలని కోరారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని డాక్టర్ లక్ష్మి అన్నారు. సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణంగా చెప్పుకునే రాజధాని అన్నారు. ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు కొన్ని వ్యతిరేక శక్తులు చేస్తున్న ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళ టిడిపి నాయకురాలు శోభరాణి, తాళ్లూరు మండల టిడిపి అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు పిడతల నేమిలయ్య, దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, బిజెపి నాయకులు తిండి నారాయణ రెడ్డి, జనసేన దర్శి మండల అధ్యక్షులు పుప్పాల పాపారావు, దర్శి మండల నాయకులు సానే సుబ్బయ్య, దర్శి పట్టణ టిడిపి, జనసేన అధ్యక్షులు వాసు, కొండయ్య నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్స్, యూనిట్,బూత్ ఇంచార్జ్‌లు, నీటిసంగం అధ్యక్షులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రఘురామకృష్ణరాజు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిపై వ్యాఖ్యలు సరికాదు

## రఘురామకృష్ణ వ్యాఖ్యలపై ఒంగోలులో వామపక్ష నేతలు నిరసన




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఉద్యమాల్లో త్యాగాలు చేస్తూ ప్రజలపక్షాన పోరాటం చేస్తున్న జాతీయ పార్టీ నేతలపట్ల అధికారబలంతో అహంకారపూరితంగా, అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉండి శాసన సభ్యులు, ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు బేషరతుగా క్షమాపణ చెప్పాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుపై ఉండి శాసన సభ్యులు రఘురామకృష్ణ రాజు వ్యవహరించిన తీరును నిరసిస్తూ సోమవారం సాయంత్రం ఆర్ టిసి బస్టాండ్ సాగర్ హోటల్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ శాసనసభలో ఉపసభాపతి, ఉండి నియోజకవర్గ శాసన సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న' పాలకోడేరు'లో గత 30,40,ఏళ్ళు గా నివసిస్తున్న 110 పేదల ఇళ్లను కూల్చివేసిన ఘటనపై సిపిఎం కార్యదర్శి శ్రీనివాసరావు స్థలాన్ని సందర్శించి,ఘటనపై పేదల పక్షాన నిలిచినందుకు రఘురామకృష్ణ తీవ్రమైన పదజాలంతో దూషించారాని పేర్కొన్నారు. ఇళ్లను తానే కూల్చి వేయమన్నానని, జాతీయ పార్టీకి చెందిన నేతను 'బతికి పోయావ్' వంటి బెదిరింపు వ్యాఖ్యలు చేసిన ఉపసభాపతి విషయంలో నీతివంతమైన ప్రభుత్వంగా ప్రకటించుకునే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేసారు. పేదలపై ప్రతాపం చూపొద్దని సిపిఎం నేత వ్యాఖ్యలకు'రాజ్యాంగ పదవి'లో ఉన్న వ్యక్తి అప్రజాస్వామికంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్యే నారాయణ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి అనుచిత వ్యాఖ్యలను నిలువురించవలసిన వ్యక్తిగా జాతీయ పార్టీ నాయకుని పట్ల బాధ్యతారహితంగా వ్యాఖ్యానించటం ప్రజలు హర్షించారని, ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, కంకణాల రమాదేవి, బి. రఘురాం, పి. కల్పన పార్టీ సీనియర్ నాయకులు జాలా అంజయ్య,నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు టి. మహేష్, జి. ఆదిలక్ష్మి పార్టీ నాయకులు సిహెచ్ వినోద్, తోట తిరుపతిరావు, భక్త సింగ్ రాజు, బివి రావు, కే. విశ్వసేన్, బి. వెంకటరావు సిపిఐ నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు, శ్రీరామ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు మేజర్‌న్యూస్: కడప జిల్లా, బ్రహ్మంగారి మఠంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దర్శించుకున్నారు. బ్రహ్మం గారి మఠంలో ఓ ప్రవేట్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గారు టీడీపీ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, కౌన్సిలర్ బి చంద్రశేఖర్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రజల ఫిర్యాదులపై అలసత్వం వీడాలి: ఎస్పీ

### - జిల్లా పోలీస్ 'స్పందన'కు 69 ఫిర్యాదులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజల ఫిర్యాదులపై అలసత్వం వీడి సకాలంలో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం' నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలుదిక్కుల నుండి వచ్చిన 69 పిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ప్రతి ఫిర్యాదు గురించి ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ప్రజా ఫిర్యాదులపై అలసత్వం వహించవద్దని వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, కుంటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, డిసిఆర్బీ సీఐ దేవప్రభాకర్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: శాఖా గ్రంధాలయం దోర్నాలలో వేసవివిజ్ఞాన శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ మేజర్ పంచాయతీ సెక్రెటరీ ఎన్.శివకోటేశ్వరావు, బీడీసీఎల్ నిర్వాహకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు ఎన్.శివ కోటేశ్వరావు, గ్రంథాలయాలు వాటి వలన ఉపయోగాలు వేసవిలో చక్కగా గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని వివరించడం జరిగింది. తదుపరి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి బి.మస్తాన్ నాయక్ ఎంఈఓ విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలను ఎలా ఉపయోగించుకోవాలి వాటి వల్ల ఉపయోగాలు చక్కగా విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. గ్రంథ పాలకుడు డి.వెంకట సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, పెద్దలు పాల్గొన్నారు.



## కార్యకర్తల నిర్ణయమే టిడిపికి శిరోధార్యం: కడియాల రమేష్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు మాట, నిర్ణయమే శిరోధార్యం అని టిడిపి నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కడియాల రమేష్ అన్నారు. తెలుగుదేశంపార్టీ నూతన కమిటీలను సోమవారం ఎన్నుకున్నారు. ముండ్లమూరు మండలం లోని గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన గ్రామ కమిటీలను రమేష్ అభినందించి పూల మాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ జడ్.పి.టి.సి.లు పౌల్, నాగరాజు, మాజీ సర్పంచ్‌లు బద్రి గోపాల్‌రెడ్డి, ఇందూరి పిచ్చిరెడ్డి, చావా బ్రాహ్మయ్య, బిజ్జం సుబ్బారెడ్డి, గుడాల సాంబశివ రెడ్డి, సుంకర రాఘవరెడ్డి, మానం నరసింహ రావు, జిల్లెలముడి పార్వతి చౌదరి, నిడమానూరి శ్రీను పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ సభను విజయవంతం చేయండి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మేరెండవ తేదీన అమరావతిలో జరగనున్న అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు తరలిరావాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు సంతమాగులూరు మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన గడచిన ఐదు సంవత్సరాల లో అటక ఎక్కిన అభివృద్ధిని పునర్ నిర్మించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నారని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్గా ఎన్నికైన తేలప్రోలు రమేష్ బాబు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పలువురు అధికారులు యార్డ్ చైర్మన్ రమేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే రవిబాబు ఎండిఓ జ్యోతిర్మయి ఏపిఎం హనుమంతరావు టిడిపి నాయకులు చేవూరి వాసు రెడ్డి మాజీ జెడ్పిటిసి చింత రామారావు తదితరులు పాల్గొన్నారు

## వేసవి విజ్ఞాన శిబిరాన్ని వినియోగించుకోండి

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి శాఖా గ్రంథాలయం నందు 40 రోజుల పాటు జరిగే ఉచిత వేసవి తరగతులను కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వేసవి తరగతులు విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు .విద్యకు సంబంధించినటువంటి అనేక అంశాలను 40 రోజులపాటు నేర్చుకోవచ్చని ఇందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించి లైబ్రరీలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులకు పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక నాయకులు గయాజ్ బాషా, ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ వేసవి శిక్షణ శిబిరంలో ఆటలు, పాటలు మ్యాజిక్ కథలు స్పోకెన్ ఇంగ్లీష్ రైటింగ్ స్కిల్స్ తదితర అంశాలను నేర్పించడం జరుగుతుందన్నారు. గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఉదయం 8గం.ల నుంచి 11 గంటల వరకు జరుగుతుందని ఈ నెల 28 నుంచి జూన్ 6వ తేదీ వరకు నిర్వహించబడుతుందని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కనిగిరి గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ రహిమాన్, మస్తాన్ బాబు, గుడ్ హెల్ప్ రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సయ్యద్ ఆలీ జహీర్ ఎన్నిక



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి.మొత్తం 138 మంది ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఇందులో 3 ఓట్లు మురిగిపోయాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాదులైన కె.శ్రీనివాస చౌదరి, సయ్యద్ అలీ జహీర్ లు ఇద్దరు పోటీ పడగా జహీర్ కు 83 ఓట్లు రాగా, శ్రీనివాస చౌదరికి 52 ఓట్లు లభించాయి. దీంతో 31 ఓట్ల ఆధిక్యంతో అలీ జహీర్ విజయం సాధించారు.కార్యదర్శి పదవికి వై.అనిల్ కుమార్, నాగేంద్ర రాజులు పోటీ పడగా కేవలం 4 ఓట్ల తేడాతో నాగేంద్ర గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా ఉమ్మడి రవీంద్రనాథ్, జాయింట్ సెక్రటరీగా జవ్వాజి మధుసూదన్ రెడ్డి, కోశాధికారిగా డిజె స్టాలిన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా బత్తుల వేణు గోపాల్, పైడిమర్రి రామచంద్రలు వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీని పలువురు న్యాయవాదులు అభినందించారు.

## వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు సోమవారం నుంచి ప్రారంభ అయ్యాయి. ఈ సందర్భంగా శిక్షణ తరగతులను మండల విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూవేసవి సెలవుల్లో విద్యార్థుల్లో సమయం వృథా చేసుకోకుండా గ్రంథాలయానికి వెళ్ళి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ కాలంలో ప్రతిరోజు గ్రంథాలయనకు వచ్చి గ్రంథాలయంలో ఉన్న మ్యాగజైన్లు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించువాలని చెప్పారు. ఈ వేసవి శిక్షణ తరగతిమొదటి రోజు కార్యక్రమంలో 28 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు డి.ధనమ్మ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి ఆదాయం రూ.1,17,548లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,17,548 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈసందర్భంగా పూజాటికెట్లు ద్వారా 48,570 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 29,730 శాశ్వత అన్నదాన పథకానికి 36,248 ఇతర విరాళముల ద్వారా 3,000 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం మహాప్రాకారం నిర్మాణం పలుఅభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు దేవస్థానం అభివృద్ధి పనులకు దాతలు సహకరించాలని ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయండి

### మంత్రి వై.సత్యకుమార్‌కు వారధిలో ఏలూరి వినతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: నిరంతరం కరవు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదమైన శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని కోరుతూ ఏపీ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్‌ను సోమవారం బీజేపీ కార్యాలయంలో వారధి కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి కలసి వినతి పత్రం అందజేశారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల ప్రజలకు నేటికీ ఆర్ ఆర్ ప్యాకేజీ మంజూరు రాకపోవడంతో బాధితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన అన్నారు. వీరికి తక్షణమే ఆర్‌ఆర్ ప్యాకేజీ మంజూరు చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు. అనేక దశాబ్దాలుగా పశ్చిమ ప్రకాశం తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వేసిన పంటలు పండక, మరోవైపు పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పూర్తి అయితే 4 లక్షల 32 వేల ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మంది ప్రజలకు డ్రింకింగ్ వాటర్ అందడంతో పాటు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని 32 మండలాలు సస్యశ్యామలం అవుతాయని ఆయన గుర్తు చేశారు. ప్రాజెక్టు పూర్తిచేసి ప్రజలను ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్‌ను కోరారు. కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి, ప్రధాన కార్యదర్శులు బిట్రా శివ నారాయణ, దయాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా వెంకటేశ్వరరావు బాధ్యతలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల నూతన తహశీల్దార్‌గా వెంకటేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పొన్నలూరు మండలంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ తహశీల్దారుగా పదోన్నతి పొంది జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సా రియా ఉత్తర్వులు మేరకు బదిలీ పై పుల్లల చెరువు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యల వేదకలో రైతులు, ప్రజల నుండి వచ్చే వినతులు, ఫిర్యాదుల ను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. నూతనగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ కె.వెంకటేశ్వరరావును డిప్యూటీ తహశీల్దార్ కిరణ్ వీఆర్వోలు, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, సచివాల యాల సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

## హెల్ప్ హాస్పిటల్ ఉచిత గుండె వైద్య శిబిరం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గుమ్మలంపాడు గ్రామంలో సోమవారం విజయవాడ హెల్ప్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత గుండె మెగా వైద్య శిబిరంలో 150 మందికి గుండె పరీక్షలు చేసి చికిత్సలు అందించారు. వైద్యులు జి.కిరణ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రోగులకు ఉచితంగా ఈసీజీ, గుండె స్కానింగ్ పరీక్షలు చేశారు. గుండెకు సంబంధించి అవసరమైన వారికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా విజయవాడ హెల్త్ హాస్పిటల్ లో ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్టు వైద్యులు కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ పిఆర్ఓ. ఎం.సంతోష్, గుమ్మలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మొలకలపల్లి శ్రీనివాస రావు, మాజీ సర్పంచ్ నెప్పలి కనకయ్య, నాయకులు బొడ్డపాటి వెంకటరమణారావు, బొడ్డపాటి చంద్రశేఖర్ రావు, బి.వెంకట్రామయ్య, బి.శ్రీనివాసరావు, బి.గోపి, పున్నారావు, శేషాద్రి, శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయం



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: గత 16 సంవత్సరాలుగా ఎంతోమంది క్రీడాకారులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ఫుట్ బాల్ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి సీనియర్ ఫుట్ బాల్ ప్లేయర్పోనిగల ప్రేమయ్య ప్రతి సంవత్సరం నిర్వహించడం అభినందనీ యమని చీరాల మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు అన్నారు. చీరాల ఎన్‌ఆర్‌పియం ప్రాంగణంలో సమ్మర్ ఫుట్ బాల్ క్యాంప్ సోమ వారం అతిథులు ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథి వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ చారుగుళ్ల హరి ప్రసాద్, టైక్వాండో కోచ్ సయ్యద్ సలావుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రేమయ్యకు ఉన్న మక్కువ చూస్తూ ఉంటే ఆశ్చర్యం కలిగి స్తుందని ఒక స్థాయికి చేరిన తర్వాత కొందరిలో అలసత్వం ఏర్పడుతుందని కానీ ప్రతి సంవత్సరం నూతన ఉత్తేజంతో చిన్నారులం దరిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి క్రమం తప్పకుండా నెలరోజుల పాటు పౌష్టిక ఆహారం అందిస్తూ ఆటకు సంబంధించిన దుస్తులను ఉచితంగా అందజేస్తూ క్యాంపు నిర్వహించడం తమను ఆశ్చర్యానికి గురి చేస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రేమయ్య చీరాల పరిసర ప్రాంతాలలో ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిర్వహణ ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

బాపట్ల మేజర్‌న్యూస్ : అక్రమంగా డిఫెన్స్ మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్న వ్యక్తిని సోమవారం అదుపులోకి తీసుకున్నారు బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైంజ్ సీఐ పాలపర్తి గీతిక. బాపట్ల పట్టణం సంజయ్ గాంధీ కాలనీ లో ఒక వ్యక్తి డిఫెన్స్ మద్యం నిల్వ ఉంచి అమ్ముతున్నాడని సమాచారం రావడంతో బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించి 750 ఎం ఎల్ పరిమాణం గల 48 మద్యం సీసాలను స్వాధీన పరుచుకొని విక్రయదారుడును అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక మాట్లాడుతూ ఎవరైనా సరే, డిఫెన్స్ మద్యం లేదా నాన్-డ్యూటీ పైడ్ లిక్కర్ ను అమ్ముతున్నా, నిల్వ ఉంచిన, సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిసిన యెడల 9052229630 నంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సోదాలలో సబ్-ఇన్స్పెక్టర్లు డి.ప్రభుదాస్, ఎస్.మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

## కిషోర్ వికాసం కార్యక్రమం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయం నందు కిశోరి వికాసం కార్యక్రమము గురించి ట్రైనింగ్ నిర్వహించారు. మే 2వ తేదీ నుండి జూన్ 10వరకు అన్ని గ్రామ పంచాయితీలలో ఈ కార్యక్రమము నిర్వహించబడుతుంది. బాల్య వివాహాలను నిరోధించుట, విద్యను కొనసాగించుట, రక్షణ, భద్రత, హైజీన్ వాతవరణంలో అభివృద్ధి మొదలగు విషయాల గురించి 15నుండి 18సంవత్సరాల వయసు వారికీ వివరించాలని తెలియజేయుట జరిగింది.కార్యక్రమం లో ఎంపీడీఓ ఎ.వి.రంగ నాయకులు, సిడిపిఓ నీలోఫర్ బేగం, లీగల్ అడ్వైసర్ రత్నప్రసాద్, మెడికల్ ఆఫీసర్ ఫృధ్వీ, మహిళా పోలీసులు, ఎఎన్‌యం, విఓఎలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాలలో ఫ్రీ సీట్ల కోసం దరఖాస్తులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్:ప్రవేట్ పాఠశాలలో ఫ్రీ సీట్ల కోసం దరఖాస్తులు విద్యాహక్కు చట్టం లోని సెక్షన్ 12(1)సి ఆధారంగా ప్రవైట్ పాఠశాలలో 1 వ తరగతి లో 25 శాతం ఫ్రీ సీట్ల కోసం దరఖాస్తులు ఈ నెల 28 వ తేది నుండి తీసుకోవడం జరుగుతుంది .అని మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్. తెలిపారు.ప్రతికూల పరిస్థితులు ఎదుర్కుంటున్న వర్గాల పిల్లలకు ,బలహీన వర్గాల పిల్లలకు ప్రవైట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1 వ తరగతి ప్రవేశాలలో 25 శాతం విద్యార్దులు చేరే అవకాశం ఉందని, అర్హత ఉన్న విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలనితెలిపారు. 15/05/25 వ తేదీ లోపు ఆన్లైన్ లో నమోదు చేసు కోవాల న్నారు, ఈ సెక్షన్ ప్రకారం ప్రతికూల ఎస్సీ .ఎస్టీ. వర్గాల పిల్లలు, ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారు, ఇతర వెనకబడిన వర్గాల వారు,వారి యొక్క వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 1.44 లక్షల లోపు ఆదా యం ఉన్న వాళ్ళు అర్హులని ధృవీకరణ కు ఆధార్, రేషన్ కార్డు, లేదా డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి జత చేయాలని ఎంఈఓ. తెలిపారు. మండలంలోని అందరూ ఉపాధ్యాయులు అర్హత ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ విషయం పై అవగాహన పాంపొందించాలని మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ తెలిపారు.

# కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన ఎన్డీఏ కూటమి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కేఎల్‌ఎన్ నారాయణరెడ్డిని సోమవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్‌కు శాలువా కప్పి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగర పంచాయతీ అభివృద్ధి పనుల పురోగతిపై కమిషనర్ నారాయణరెడ్డితో విస్తృతంగా చర్చించారు. నగర పంచాయతీ లోని రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజ్, పారిశుద్ధ్యం, వీధిలైట్లు పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే పిచ్చి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు స్పందించిన కమిషనర్ వీలైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంత వాజ్‌పాయ్, భరత మాత విగ్రహాల ఏర్పాటుకు వినతిపత్రం అందజేశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, జనసేన నాయకురాలు ఇనగంటి శైలజ, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసరావు, కల్లూరి రవికుమార్, బిజెపి పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్, బిజెపి జిల్లా కో కన్వీనర్ సయ్యద్ ఖాదర్ బాషా, మైనార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, భాష తదితరులు ఉన్నారు.

# ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు

**మున్సిపల్ కమీషనర్**
**వై. రామకృష్ణయ్య**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ దగ్గరలో గల యుటిఎఫ్ కార్యాలయం నందు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం(టైలరింగ్) కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. తొలుత మున్సిపల్ చైర్ పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, కౌన్సిలర్ గొల్లపూడి రమాదేవి మరియు మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణయ్య గారి చేతుల మీదుగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం రిబ్బన్ కట్ చేసి మొదలు పెట్టడం జరిగినది. ఈ కేంద్రం నందు ఒక బ్యాచ్ కి 25 మిషన్లు ఏర్పాటు చేసి ఉదయం 9 గంటల నుండి ఒక బ్యాచ్ మధ్యాహ్నం 2. గంటల నుండి ఒక బ్యాచ్‌గా మొదలుపెట్టి 90 మందికి మొదటి విడతగా ఈ ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కార్యక్రమం (టైలరింగ్) ఏర్పాటు చేయడం జరిగినదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య మాట్లాడుతూ ఈ కేంద్రం నందు ప్రతి మహిళ ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ తీసుకొని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, ఈ విధంగా స్వయంగా ఉపాధి ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఇంకా ఎవరైనా ఉంటే నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తప్పెట బాబురావు, భీమన వెంకట్రావు, టిడిపి నాయకులు కందిమల్ల గంగాధర్‌రావు, గొల్లపూడి కోటేశ్వరరావు, సూరంపల్లి హనుమంతరావు, రావిపాటి రాంబాబు, అవనిగడ్డ శేషారావు, మెప్మా ఆర్పీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తమ పొలంలో మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి




పొదిలి, మేజర్‌న్యూస్: రైతులు తమ పొలాల్లో తప్పని సరిగా మట్టి పరీక్షలు చేయించుకుని పొలంలో ఉన్న పోష కాలను తెలుసుకొని రసాయనిక ఎరువులు వాడాలని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ జైనులాబ్దిన్ కోరారు. సోమ వారం మండలంలోని బుచ్చన్న పాలెం గ్రామంలో గ్రామ సహాయకులు, రైతులకు మట్టి నమూనాల సేకరణ, మట్టి పరీక్షల ఉపయో గాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పొలంలో పోషకాలపై అవగాహన లేకుండా విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వాడితే భూమిలో సారం తగ్గి వ్యవసాయానికి పనికి రాకుండా పోతుంది చెప్పారు. గ్రామ సహాయకులు మట్టి నమూనాలు తప్పనిసరిగా వ్యవసాయ స్థలం పొలం నుంచే సేకరించాలన్నారు. గ్రామ సహాయకులు జిపిఎస్ కోఆర్డినేటర్లను నమోదు చేయాలన్నారు. రైతులతో కలిసి సెల్ఫీ తీయాలని, ఈ సెల్ఫీలో నమూనా సేకరణ స్థలం స్పష్టంగా వెనుక కనిపించాలన్నారు. అలాగే గతంలో మట్టి నమూనా సేకరించిన రైతుల పొలాల్లో మట్టి నమూనాలు తీయుటకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫ్లాట్ ఇమేజెస్ మరియు సెల్ఫీలు స్పష్టంగా ఉండాలని, తప్పుడు ఫోటోలు పెట్టవద్దని సూచించారు.

అలానే ఖరీఫ్‌లో మండలానికి నిర్దేశించిన 935మట్టి నమూనాలను మే 15 తేదీ లోపల ల్యాబ్‌కు పంపాలని గ్రామ సహాయకులను ఆయన ఆదేశించారు.

# ఘన నివాళులు



చీమకుర్తి,మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం వేమా యల్లయ్యనగర్‌లోని జనరాజు పల్లి సాల్మన్ గారి సతీమణి స్వర్గీయ వెంకటమ్మ గారి ఆకస్మిక మరణం తెలుసుకొని బూదవాడ గ్రామపంచా యతీ లోని వేమా యల్లయ్య నగర్ నందు ఆ కాలనీకి వెళ్లి వారి భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చడం జరిగింది. జనరాజు పల్లి సాల్మన్ వేమా యల్లయ్య నగర్ ఏర్పాటు ద్వారా వంద కుటుంబాలకు పైగా ఆరోజు ఆశ్రయాన్ని కల్పిస్తే ఈరోజు వందల కుటుంబాలతో వేమా ఎల్లయ్య నగర్ అభివృద్ధి చెందిందని ఆ కాలనీ నిర్మాణా నికి సాల్మన్ గారికి అండగా నిలిచిన వెంకటమ్మ తోడ్పాటు మరువలేనిదని చీమకుర్తి జడ్పిటిసి సభ్యులు వేమా ఎల్లయ్య కుమారుడు వేమా శ్రీనివాసరావు అన్నారు. వారితోపాటు చీమకుర్తి పట్టణ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య యాకోబు వెంకటమ్మ కుమారుడు ప్రకాష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ మంజునాధరెడ్డికి ఘనసన్మానం



సిఎస్ పురం,మేజర్ న్యూస్: మండల తహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డిని మండలంలోని నల్లమడుగుల సచివాలయం టిడిపి నాయకులు, మండలానికి చెందిన పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నల్లమడుగుల, ఆనికాళ్లపల్లె గ్రామాలకు చెందిన పలువురు నాయకులు గుర్రంవెంకటేశ్వర్లు, డాక్టర్ అక్బర్ అధ్వర్యంలో తహశీల్దార్ మంజునాధరెడ్డిని కలిసి ఇటీవల నల్లమడుగుల గ్రామంలో ఎస్టీకుటుంబాలకు చెందిన పలువురికి ఆధార్ కార్డులు మంజూరుకు సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండల టిడిపి నాయకులు బోయళ్లనారాయణరెడ్డి, రేనాటి వెంకటేశ్వర్లు (ఆర్.వి) తహశీల్దార్‌ను సన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రముఖ ఆర్ యం పి వైద్యులు డాక్టర్ అక్బర్, గుర్రం వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ ఖాజావలి, నాగేశ్వరరావు, మోహనరావు, షేక్ రహిమాన్, టైలర్ ఖాజావలి,పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జాతీయపోటీలకు కదిరి బాబురావు కళాశాల విద్యార్థులు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మేనెల 5,6తేదీలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య నగరంలో జరిగే అఖిలభారత వ్యవసాయ కళాశాలల క్రీడాపోటీలకు సోమవారం మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు మునయ్య, సుదేవు, యమున బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా జాతీయస్థాయి క్రీడల్లో మంచిప్రతిభ కనబరచి బహుమతులు గెలుపొందాలని జాతీయస్థాయిలో కళాశాలకు మంచిపేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కదిరిబాబురావు విద్యాసంస్థల యాజమాన్యం, కళాశాల సిబ్బంది ఆకాంక్షించి అభినందించారు.

## 12వ వార్డులోని సమస్యలపై దృష్టి సారించిన కమిషనర్ నారాయణరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రకాష్ నగర్ లోని 12వ వార్డులో నెలకొన్న సమస్యలను వార్డ్ ఇన్చార్జి షేక్ మౌలాలి నగర పంచాయతీ కమిషనర్ కే ఎల్ ఎన్ నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో తక్షణమే స్పందించిన నారాయణరెడ్డి సోమవారం 12 వార్డులో పర్యటించి అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో నీటి సమస్య ఎక్కువగా ఉందని, డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగునీరు రోడ్లపై పారుతుందని వివరించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సహకారంతో వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని స్థానికులకు కమిషనర్ నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 12 వార్డు ఇంచార్జి షేక్ మౌలాలి, టిడిపి యువ నాయకులు గిద్దలూరు శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## ఎంపీపీ గుమ్మా పద్మజకి సన్మానం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఉత్తమ ఎంపీపీగా అవార్డు అందుకున్న గుమ్మా పద్మజ యల్లేష్ యాదవ్ను దోర్నాల సాయిబాబా ట్రస్టు సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఆమెను శాలువాతో సత్కరించి, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లోనూ ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని వారు ఆకాంక్షించారు.



## ప్రభుత్వాసుపత్రులకు సౌకర్యాలు కల్పిస్తాం

### ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు తమ ప్రభుత్వం కల్పిస్తుందని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి కొండపి నియోజకవర్గ వైద్య అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపి ప్రభుత్వ ఆసుపత్రిలో ఐపీ విభాగంలో మేల్ వార్డు, ఫీ మేల్ వార్డు, స్టోర్ రూమ్ లకు సంబంధించి పలు మార్పులపై చర్చించారు. ఒంగోలు రిమ్స్ లో పెయింటింగ్ పనులపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రులకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు, పరికరాలు ఏర్పాటు చేస్తాం. అధికారులు, వైద్యులు ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వానికి మంచి మంచి పేరు తీసుకురావాలి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక వైద్య శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. పేదల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చు నైనా భరిస్తుందని మంత్రి తెలిపారు.

# శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### స్వయంగా బిందెకి నీళ్లు పట్టి మహిళలకు అందించిన మంత్రి గొట్టిపాటి, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి





ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టి పాటి రవికుమార్ తెలిపారు. బద్దిపూడి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్మించిన సి.సి రోడ్డు త్రాగునీటి పైప్ లైన్ నిర్మాణ ప్రారంభోత్సవానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్, నెల్లూరు పార్ల మెంటు సభ్యులు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదు ర్కొనే వారని కూట మి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు నేతృత్వంలో ఎన్నడు లేని విధంగా ప్రతి గ్రామా నికి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం, గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిమాట్లాడుతూ బద్దిపూడి గ్రామంలో ప్రతి ఇంటికి పైప్ లైన్‌తో నీటి సౌక ర్యం కల్పించడం జరిగిందన్నారు. కందుకూరు నియోజక వర్గంలో తాగునీటి సమస్య ఉన్న ప్రతి గ్రామాన్ని గుర్తించి నీటి సమస్యలను పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**బిందెలతో మహిళలకు నీళ్లు పట్టించిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే**

బద్దిపూడి గ్రామంలో వాటర్ పైప్ లైన్ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమీపంలో ఉన్న కుళాయిని ఓపెన్ చేసి మహిళలకు బిందెలతో నీళ్లు పట్టించారు. దీంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు,స్థానిక నాయకులు కూనం బ్రహ్మానంద రెడ్డి, కూపం రాఘవరెడ్డి, చేజర్ల వెంకట్రామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### గడువులోపు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

### 'మీకోసం'లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఆర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో నిర్వహి ంచిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పార్ధసారధి, శ్రీమాధురి, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో సకాలంలో పరిష్కరించా లన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారంచూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈరోజు నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో 268 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు తీర్చడమే కూటమి లక్ష్యం





### ఇంటింటికి మంచినీటి కుళాయి

### తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ప్రజల అవసరాలు తీర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా మంచినీటిని అందించాలన్న లక్ష్యంతో మన కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, మండలంలోని తానం చింతల, చలివేంద్రం, ఎర్ర ఓబునపల్లి గ్రామంలోని అగ్నిపురి కాలనీలలో సోమవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జల జీవన్ మిషన్ కార్యక్రమం లో బాగంగా ఇంటింటికి మంచినీటి కుళాయిల స్కీముకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి ఇంటికి మంచి నీరు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ నారా లోకేష్ బాబు కృషితో ప్రతి ఇంటికి కొళాయి ఏర్పాటు చేయడమే మన కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే సాగర్ నీటితో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులన్నీ నింపామని, అలా వీలుపడనిచోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పశువులకు కూడా తాగునీరు అందే విధంగా చెరువులలో నీరు నింపగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో దర్శిమున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, సానే సుబ్బయ్య, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు తనంచింతల గ్రామ, చలివేంద్రం గ్రామ, ఎర్రఓబనపల్లి గ్రామ టిడిపి నాయకులు, మహిళలు, నియోజకవర్గంలోని వివిద హెూదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# 8న వీరయ్య చౌదరి పెద్దకర్మ

### కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో చర్చించిన ఎమ్మెల్యే బీఎన్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలం అమ్మనబ్రోలు గ్రామంలో మే 8వ తేదీ బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి పెద్ద కర్మ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వారి కుటుంబ సభ్యులతో మండల నాయకులు, గ్రామ నాయకులతో కలిసి వారి నివాసంలో ఏర్పాట్ల గురించి శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్ చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జి ఈదర నాని, యూనిట్ ఇంచార్జి వలెటి పాండురంగ, ఎడుగుండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# బీసీ సంఘం నాయకుల అరెస్టు సరికాదు: బాపట్ల రవికుమార్



బాపట్ల, మేజర్‌న్యూస్: బీసీల సమస్యల పరిష్కారం పై పోరాడు తున్న నాయకులను అరెస్టు చేయడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల విశ్వశాంతి ఉన్నత పాఠశాల సమీపంలో సోమవారం విలేకరుల సమావేశంలో రవి మాట్లాడుతూ బీసీ కులగణన, రక్షణ చట్టం, రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ విజయవాడలో ఆదివారం జరిగిన ర్యాలిని పోలీసులు అడ్డుకో వడం సరికాదన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, యువజన అధ్యక్షుడు కుమ్మరి క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు తదిత రుల నాయకులను అరెస్టు చేయ టాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీసీల సమస్యల పరిష్కారం పై చిత్తశుద్ధిగా పనిచేస్తామన్న కూటమి ప్రభుత్వం ఆచరణలో చేయకపోవడం బాధాకర మన్నారు. బీసీల సమస్య లు, అభ్యర్థన లు ఆయా సంఘాల ద్వారా కూటమి నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు వినతులు స్వీకరిం చకపోవడం బాధాక రమన్నారు. ఇదే పోకడ పోతే భవిష్యత్తులో తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. బీసీలను విస్మరిం చమని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, బిజెపి అధ్య క్షురాలు పురందేశ్వరి ఇచ్చిన హామీలను మరవరాదని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్య క్షుడు మద్ది బోయిన తాతయ్య, జిల్లా కార్యదర్శులు మారం రవికుమార్ ఎస్ ఎస్ పి రాజు, యువజన నాయ కుడు కంక ణాల రాంబాబు, ప్రతిపాటి సాయికు మార్, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాషిణి సేవలు ప్రశంసనీయం: కలెక్టర్




బాపట్ల, మేజర్‌న్యూస్: సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.సుభాషిణి సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుభాషిని స్వచ్ఛంద పదవి విరమణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల పదవీ విరమణలు సామాన్యమని అయినప్పటికీ స్వచ్ఛంద పదవి విరమణ చేయడం కొంత బాధగా ఉంటుందని అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుభాషిని కొల్లూరు వరద సమయంలో మహిళా అధికారి అయిన ప్పటికీ చాలా కష్టపడి పని చేశారని కొనియాడారు. సుభాషిని శేష జీవితం సంతోషంగా ఆనందంగా ఉండాలని కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజ్ దిబోరా, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు,జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యంగులకు ఉపాధి పథకం గ్రూప్ ఏర్పాటు చేయాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పని పథకం లో దివ్యంగులకు గ్రూప్ ఏర్పాటు చేయాలని భావపురి దివ్యంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు గోగన ఆదిశేషు అన్నారు.కర్లపాలెం రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దివ్యంగులు అర్జి అందజే శారు. ఈ సందర్భంగా ఆదిశేషు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఆర్థిక సహా యం చేయటానికి లోన్లు అప్లికేషన్ పెట్టుకోమని ప్రకటన వచ్చిందన్నారు. మండలంలోని దివ్యాంగులు లోన్లు కోసం అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక కార్పొరేషన్ లో కూడా దివ్యాంగులకు 2016 హక్కులు చట్టం ప్రకారం 100% 5% ఐదు శాతం రిజర్వేషన్తో లోన్లు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్ల శ్రీనివాస్ రెడ్డి,కంది వెంకటరెడ్డి, మౌలా లి, కుంచాల కోటిరెడ్డి, జానీ భాష,తుమ్మ శ్రీనివాసరావు, సుబ్బారావు ,శ్రీనివాసరావు, ఆట్ల కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమైనయి.మొదటి రోజున బాలబాలికలచే పుస్తకాలు చదివించ డం ,ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిని టీవీ రమణమ్మ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## రామాపురంలో మత్స్యకారులు సంబరాలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ మత్స్యకారులకు వేట నిషేధ భృతి రూ.20వేలు ఇచ్చినందుకు చీరాల రామాపురంలో మత్స్యకారులు సంబరాలు జరిపారు. పెద్ద ఎత్తున జేజేలు పలుకుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు,శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్దన్ రావు, గ్రామ కాపులు శ్రీను, కొండలు,వెంకటేశ్వర్లు, నాగూరు మస్తాన్వలి, జాలయ్య, మొలకయ్య,తిరుపతయ్య, జోగేశ్వరరావు, సుబ్బారావు, నాగరాజు శ్రీను పార్టీ నాయకులు జంగిలి రాముడు, గంజి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన తరగతులు ప్రారంభం




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాల యంలో సోమవారం వేసవి విజ్ఞాన తరగతులను ప్రారంభించడం జరిగినది. మార్కాపురం సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన శాస్త్రి అధ్యక్షతన ప్రారంభ సమావేశం నిర్వహి ంపబడినది. కార్యక్రమానికి విశ్రాంతి ఉపసం చాలకులు డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనం తర్వాత విద్యార్థుల ప్రార్థనాగీతం ఆలపించారు. డాక్టర్ మధుసూదన శాస్త్రి పుస్తక పఠనం అందరికీ అవసరమైన విషయమని ముఖ్యంగా విద్యార్థులకు తప్పని సరి అని తెలిపారు. ముఖ్య అతిథి డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి కథలు, కథనాలు చదవడం విద్యార్థుల కు ఆసక్తితో పాటు విజ్ఞానాన్ని కలిగిస్తాయ న్నారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ మధుసూ దన శాస్త్రి మహాభారత విజ్ఞాన సర్వస్వము నాలుగు భాగాలను మరికొన్ని విలువైన పుస్తకాలను వారి సతీమణి జయలక్ష్మి చేత గ్రంథాలయానికి బహుకరింప చేశారు. సుమారు పదివేల రూపాయల విలువ చేసే ఈ పుస్తకాలు గ్రంథాలయానికి ఒక విలువైన సంపద కాగలదు. గ్రంథాలయాధికారి జి.వి. శివారెడ్డి ఈనెల 28వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు జరిగే ఈ వేసవి విజ్ఞాన తరగతులలో పుస్తక పఠనంతో పాటు ఆటపాటలు చిత్రలేఖనం సంగీతం చదరంగం వంటి కార్యక్రమంలో కూడా ఆయా రంగాలలో నిష్ణాతులను రావించి నిర్వహించబడుతుందని విద్యార్థులందరూ క్రమం తప్పకుండా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని విద్యార్థులను కోరారు. అనంతరం వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగించడం అయినది.

# మోడీ సభను విజయవంతం చేయాలి: గంగోడు



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మే 2న అమరావతి నగరానికి రానున్నారు. ఈ సందర్భంగా నిర్వహించబోయే భారీ సభను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో సభను విజయవంతం చేయాలనీ కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు గంగోడు నాగేశ్వరరావు కోరారు. సోమవారం కనిగిరి పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగోడు నాగేశ్వరరావు మాట్లాడుతూ మోదీ సభను కనివిని ఎరుగని విధంగా విజయవంతం చేయడం మనందరి బాధ్యత అన్నారు. ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని వ్యక్తిగతంగా తీసుకొని ప్రజలను చైతన్యపరిచి, సభ విజయాన్ని సాధించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు ,పువ్వాడి వెంకటేశ్వర్లు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, బి.వెంగయ్య, వేమూరి రామయ్య, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రావమళ్ళ శ్రీనివాసులురెడ్డి, కె.ఇంద్రభూపాల్ రెడ్డి, బాబ్బూరి రమేష్, సిహెచ్ వెంకటరెడ్డి, బి.వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## దళిత సోదరులను బహిష్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలి



చీరాల, మేజర్‌న్యూస్: విజయనగరం జిల్లా పోతురాజుపేటలో దళిత సోదరులను గ్రామ బహిష్కరణ చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షు డిమాండ్ చేశారు. సోమవారం తాహసిల్దార్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ నేతలు ఆందోళన చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో గోపికృష్ణకు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా జిలానీ మాట్లాడుతూ అంబేద్కర్ కమ్యూనిటీ హాలు స్థలాన్ని కబ్జా చేశారు ఎందుకని ప్రశ్నించినందుకు దళితులను టార్గెట్ చేసి బహిష్కరించడం దుర్మార్గమన్నారు. దళితుల పట్ల దారుణంగా వ్యవహరించిన దండగలను వెంటనే శిక్షించాలని కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అమీర్, అహ్మద్, బుడే, నవీన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కిశోర బాలికల వివరాలు అందజేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురవాజిపేట, వగ్గంపల్లి సెక్టార్ల అంగన్వాడీ కార్యకర్తల సమావేశం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్.పార్వతి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 15 నుండి 18 సంవత్సరముల కిషోర్ బాలికల వివరములు ప్రొఫార్మా ప్రకారం సర్వే చేసి ఇవ్వాలని తెలిపారు. మే 2 నుండి జూన్ 10 వరకు కిషోర్ వికాసం కార్యక్రమం ప్రతి గ్రామపంచాయతీలో నిర్వహించాలని, బాల్యవివాహాల నిషేధం,బాలికల అక్రమ రవాణా బాలికలపై అత్యాచారాల నిర్మూలన, పోషకాహారం, బాలిక విద్య, పరిశుభ్రత మొదలగు అంశాలపై అవగాహన కలిగించ బడునని కార్యకర్తలకు తెలియజేశారు. అనంతరం బాల్యవివాహాల నిషేధ చట్టం 2006, లైంగిక వేధింపులను ఆపండి, ఐ.టి.సి బంగారు భవిష్యత్తు వాల్ పోస్టర్లను ప్రదర్శించారు. వేసవికాలంలో అంగన్వాడీ పాఠశాలలోని పిల్లలకు మంచినీరు అందుబాటులో ఉంచాలని, బాల సంజీవిని యాప్ లోబెనిఫిషరీస్‌కి ఎఫ్ఆర్ఎస్ పూర్తి చేసి, టిహెచ్ఆర్ ఇవ్వాలని, టీచర్లు ఫేస్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండు సెక్టార్ల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ప్రేక్షకులను అలరిస్తున్న రఘుబాబు స్మారక నాటకోత్సవాలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరుచూరి రఘుబాబు స్మారక 35వ జాతీయస్థాయి ఆహ్వాన నాటికల పోటీలు సోమవారం నాటికి రెండవ రోజుకు చేరాయి. ఈ ప్రదర్శనలో భాగంగా ముందుగా ఉక్కు నగరం విశాఖపట్నం వారి "మంత్ర నగరి" నాటకమును ప్రదర్శించారు. రచన దివాకర బాబు, దర్శకత్వం పి బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో ఈ నాటకం ప్రదర్శింపబడింది. రెండవ ప్రదర్శనగా సౌజన్య కళా స్రవంతి (ఉత్తరాంధ్ర) విజయనగరం వారి



"దేవరాగం" నాటిక ప్రదర్శించారు. ఈనాటిక మూల కథ సలీం, నాటికీకరణ దర్శకత్వం కేకేఎల్ స్వామి నిర్వహించారు. మూడవ ప్రదర్శనగా కృష్ణ ఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ గుడివాడ వారి ద్వారబంధాల చంద్రయ్య నాయుడు నాటికను రచన పివి సత్యనారాయణ దర్శకత్వం పి.కృష్ణ హితేష్ ఆధ్వర్యంలో ప్రదర్శించబడింది. చరిత్ర విస్మరించిన పోరాటయోధుడు గోదావరి జిల్లాల తొలి స్వాతంత్ర్య సమరయోధుడు దేశం కోసం దేహ త్యాగం చేసిన రంప విప్లవ వీరుడు ద్వార బంధాల చంద్రయ్య నాయుడు. అల్లూరి సీతారామరాజు నాలుగు దశాబ్దాలకు పూర్వమే మన సీమలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉద్యమించిన నాయకుడు చంద్రయ్య నాయుడు. చిన్ననాటి నుంచి అన్యాయాలను ఎదిరించి అత్యాచారాలకు పాల్పడుతున్న బ్రిటిష్ సైనికులను, తెల్లవారికి తొత్తులుగా ఉన్న పోలీసులను బహిరంగముగా కాల్చి చంపి ప్రజలకు అండగా నిలిచారు. బ్రిటిష్ పాలకులు చంద్రయ్యను భోజనానికి పిలిచి బందీని చేసి కిర్లంపూడి రోడ్డుపై చిత్రహింసలకు గురిచేస్తూ చెట్టుకు వేలాడదీసి కాల్చి చంపింది బ్రిటిష్ ప్రభుత్వం. ఇది రంప విప్లవ



వీరుడు చంద్రయ్య నాయుడు సాంఘిక నాటిక. ఈనాటిక ప్రేక్షకులను రంజింప చేసింది. ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలకు పారితోషకాలను పరుచూరి వెంకటేశ్వరరావు తదితరులు కళాకారులకు అందజేశారు. మహిళా నటీమణులకు పసుపు కుంకుమ కింద చీర, జాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా డాక్టర్ ఐనాల మల్లేశ్వరరావు, వేజెండ్ల బసవ పున్నారావు(పెద్దబ్బాయి), మాజీ ఎంపీపీ వేజెండ్ల సతీష్, రాయన ప్రసాదరావు, మండవ రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలం కేటాయించాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలో నివాసం ఉంటున్న మాదిగల కు స్మశానం వాటిక స్థలం కేటాయించాలని తెదేపా నాయకులకు పూనూరి నరేంద్ర తాసల్దార్ శ్రీ చరణ్ కు వినతి పత్రం అందించారు. అద్దంకి పట్టణం లో స్థిర నివాసం ఏర్పరచుకొని సుమారు వేయి కుటుంబాల వరకు మాదిగ లు ఉన్నారనీ వీరికి అద్దంకి పట్టణంలో స్మశాన భూమి లేనందువలన ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. గతంలో సొంత నిధులతో స్థానిక నాగులుపాడు రోడ్డు నందు సుమారు ఒక ఎకరా భూమి కొని సమా ధుల తోట లాగా ఉపయోగించుకొనుచున్నాము. ప్రస్తుతం ఆ స్థలం కూడా సమా ధులతో నిండిపోయినదని గతంలో ఎన్నో మార్లు అప్పటి తహసీ ల్దారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎలాంటి న్యాయము జరగలేదన్నారు. అవకాశం ఉన్నంత మేరకు త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చూస్తా నని ఈ సందర్భంగా తాసిల్దార్ మాట ఇచ్చారని పూనూరు నరేంద్ర తెలిపారు.

# మే12న బుద్ధ జయంతి వేడుకలను నిర్వహించాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ మానవాళికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన జీవన విధానం పంచశీలను ఆచరించడం ద్వారానే సాధ్యమని ప్రబోధించిన మహనీయుడు గౌతమ బుద్ధుని జయంతి వేడుకలను బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం వద్ద మే 12 న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జై భీమ్రావు భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుద్ధిష్టు దోవా రమేష్ రాంజీ కోరారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిం చిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రమేష్ రాంజీ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం భారతదేశంలోనే అతి పురాతనమైనదని బుద్ధుని అవశేషా లుతో నిర్మించినటువంటి స్థూపం అతి పురాతన మైనది విశిష్టమైనది అని తెలియజేశారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఆంధ్ర రాష్ట్రం ఏర్ప డిన తర్వాత స్తూపమును అభివృద్ధి చేయడానికి నాటి ప్రభుత్వం నిధులను కేటాయించినప్పటికీ నేటికీ ప్రపంచ దేశాల నుంచి విచ్చేస్తున్నటువంటి బౌద్ధ బిక్షువుల వసతి కోసం నిర్మిస్తున్న కమ్యూనిటీ హాలు అసం పూర్తిగా ఉన్నదని, కమ్యూనిటీ హాల్ ను పూర్తిస్థా యిలో నిర్మాణం చేసి దానిపైన 50 అడుగుల బుద్ధ విగ్రహమును నెలకొల్పవలసినటువంటి ఆవశ్యకత ఉందన్నారు. బౌద్ధ క్షేత్రం ప్రాంతంలో ఉన్నటువంటి చెరువును అభివృద్ధి చేసి బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం బాపట్ల జిల్లాలో పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. జై భీమ్ రావ్ భారత పార్టీ వినతిపత్రం పైన స్పందించినటువంటి జిల్లా కలెక్టర్ జి వెంకట మురళి రేపల్లె ఆర్డీవో జిల్లా పంచా యతీ అధికారి జిల్లా పర్యాటక శాఖ అధి కారి పంచాయతీరాజ్ అధికారులను ప్రత్యక్ష ంగా బౌద్ధ క్షేత్రం ను పరిశీలించి రిపోర్టును అతి త్వరలో అందజేయాలని ఆదేశించి నట్లు తెలియ వచ్చిందని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రే కోటయ్య, బాపట్ల అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జులు కొచ్చర్ల వినయ్ రాజు, పులిపాటి హేబేలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈవో కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన




వేటపాలెం, మేజర్‌న్యూస్: ఈనెల 12వ తేదీన వేటపాలెం మండలం శాఖ యుటిఎఫ్ అధ్యక్షుడు అయిన పింజల శ్రీనివాసరావు అంగవైకల్యం పై నిరాధార మైన ఆరోపణలు చేస్తూ సిహెచ్ శ్రీనివాసరావు అనే వ్యక్తి డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీస్, ఒంగోలు వారికి వ్రాతపూర్వకముగా ఫిర్యాదు చేసి యున్నాడు. ఈ ఫిర్యాదు చేయుటకు వేటపాలెం మండల విద్యాశాఖ అధికారి (యంఈఓ 1)వెంకట సుబ్బయ్య గోప్యంగా ఉంచవలసిన ఉపాధ్యాయుల సేవా పుస్తకములోని వివరాలను సదరు సిహెచ్ శ్రీనివాసరావు అనే వ్యక్తి కి అందించడమైనది. గోప్యంగా ఉంచవలసిన ఉపాధ్యాయుల సేవా పుస్తకములోని వివరాలను బయట వ్యక్తులకు ఇవ్వడం చట్టరీత్యా నేరము. కాబట్టి పై విషయాన్ని పరిశీలించి వేటపాలెం యంఈఓ 1 పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా వేటపాలెం మండల అభివృద్ధి అధికారిని, వేటపాలెం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండల శాఖ కోరుతున్నది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కు సంబంధించిన వరుసగా గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కోశాధికారి, జిల్లా కార్యదర్శి సిద్ధం పాపారావు, జె వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు, వెంకటేశ్వర రెడ్డి, బండి బిక్షాలు బాబు, పాలెపు సురేష్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు, జిల్లా ఎయిడెడ్ పాఠశాలల ప్రెసిడెంట్ కుర్రా శ్రీనివాసరావు, వేటపాలెం మండల యుటిఎఫ్ అధ్యక్షులు పింజల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి శ్రీమన్నారాయణ, సీనియర్ యుటిఎఫ్ నాయకులు గవిని నాగేశ్వరరావు, గౌరాబత్తుని సూరిబాబు, పింజల మురళీకృష్ణ, బుద్ధి పద్మ, డి సరళ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లకు సంతాపం ప్రకటించిన అంగన్‌వాడీలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: సోమబోయిన బాల గురవమ్మ అంగన్వాడి హెల్పర్ వారి భర్త వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ వయసు 63, అనారోగ్య కారణాల వలన ఆదివారం రాత్రి 11 గంటలకు ప్రైవేట్ హాస్పిటల్లో చనిపోగా వారి



స్వగ్రామం మొగల్లూరు సోమవారం తీసుకొచ్చిన సందర్భంగా జిల్లా సీఐటీయూ నాయకులు రాయల మాలకొండయ్య, మొగులూరు అంగన్వాడి సెక్టర్ లీడర్లు మునుముల పార్వతి, గొర్రె ముచ్చు సలోమి, మరియమ్మ, అరుణ, భౌతికాయాన్ని సందర్శించి వారికి నివాళులర్పించారు. వారికి వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు.

# మండల పార్టీ కన్వీనర్ల పదవులకు ఉభయ పార్టీల నాయకుల కసరత్తు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండలంలో అధికార తెలుగుదేశం పార్టీ. ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పదవీకాలం ముగియనున్నందున ఆయా పార్టీలోని నాయకులు పార్టీ అధిష్టానాల ఆశీస్సుల కోసం కసరత్తు చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా సింగారెడ్డి పోలిరెడ్డి ప్రస్తుతం మండల పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. పోలిరెడ్డి పదవిలో కొనసాగాల లేక నూతనంగా మండలంలోని బలమైన సామాజిక వర్గాలకు మండల పార్టీ అధ్యక్ష పదవికట్టబెట్టి పార్టీని పటిష్టపరిచే వ్యక్తి కోసం ఎమ్మెల్యే ముమ్మర కృషి చేస్తున్నట్లు సమాచారం ఇది ఇలా ఉంటే అధికారంలో ఉన్న పార్టీ మండల పార్టీ కన్వీనర్ మేకల వలరాజు యాదవ్ అధ్యక్ష పదవి కూడా ముగియనుంది. దీంతో గతంలో అగ్రవర్ణాలకు చెందిన వారికి మండల పార్టీ కన్వీనర్ పదవిని పార్టీ అప్పజెప్పింది ఆ తర్వాత పార్టీలో నెలకొన్న కొన్ని స్థానిక సమస్యల వల్ల వెనుకబడిన తరగతులకు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన మేకల వలరాజు యాదవ్ కు సార్వత్రిక ఎన్నికలకు ముందు రెండు సంవత్సరాలు ఈ పదవిని వలరాజుకు మండల పార్టీ అధికారాన్ని అప్పజెప్పారు. ప్రస్తుతం వలరాజు పదవీకాలం కూడా ముగియనున్నందున ఆయన స్థానంలో కొత్తవారిని నియమించడమా లేక వలరాజుకే మండలపార్టీ అధికార పగ్గాలు పట్టించడమా అనే సమస్య పార్టీలో అధిష్టానం ఆలోచింప చేస్తుందని సమాచారం ఈ విషయంలో ఎప్పుడు ఒకరే పదవిలో కొనసాగితే కొంత పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని తెలుగు తమ్ముళ్ల అభిప్రాయం అని తెలుస్తోంది. ఇదే జరిగితే పూర్వపు పద్ధతిలో అగ్రవర్ణాలకే మండల పార్టీ అధ్యక్షుడు పదవి కట్టపెట్టే అవకాశం లేకపోలేదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఇది ఇలా ఉండగా స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న సందర్భంలో మండలంలో అన్ని వర్గాలను కలుపుకొని పార్టీని బలోపేతం చేసి గ్రామాల్లో ని సర్పంచులు ఎన్నికల్లోను ఎంపీటీసీ ఎన్నికల్లోను మండలాన్నికైవసం చేసుకోవడం కోసం అన్ని కోణాల్లో పార్టీ అధిష్టానం ఆలోచింపజేసి సరియైన వ్యక్తులను ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించే నాయకున్ని ఎన్నుకొని అధికార పార్టీ రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో మండలంలో ఘన విజయం సాధించేందుకు కొత్త ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం ఇది ఇలా ఉండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం అధికార పార్టీకి ధీటుగా అన్ని విషయాల్లో సమర్ధవంతంగా ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం నిరంతర పోరాటపడినగల నాయకుని కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు స్థానిక నాయకులు కాపు సామాజిక వర్గానికి యాదవ సామాజిక వర్గానికి ఏ సామాజిక వర్గానికి పదవి కట్టబెడితే పార్టీ బలోపేతం అవుతుందా అన్న మీ మాంసతో మరల రెడ్డి సామాజిక వర్గానికి మండల పార్టీ కన్వీనర్ పదవిని కట్టబెడితే అన్ని విషయాల్లో అధికార పార్టీని ఢీకొని ఎందుకు సరిపోతుందని పార్టీ అధిష్టానం సమాలోచన చేస్తున్నట్లు సమాచారం ఇక్కడ ప్రజా సమస్యలు మండల అభివృద్ధి అనే విషయంపై పదవుల కోసం ఆరాటపడ్డ ముఖ్యంగా మండలంలో పెత్తనం కోసం ఆదిపత్యం కోసం రెండు పార్టీల వారు ఆరాటపడుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు. అయినప్పటికీ ఈ పదవి రెండు పార్టీల వారికి ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే మరి.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చంటి కుటుంబానికి న్యాయం చేయాలి : సుజన్ మాదిగ



## 'మీకోసం'లో కలెక్టర్‌కు కుటుంబ సభ్యులు వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం మండలం కొలుకుల పంచాయతీలో విద్యుత్ శాఖ షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెలవల చంటి కుటుంబానికి న్యాయం చేయాలని, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ఒంగోలు ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుజన్ మాదిగ మాట్లాడుతూ ఎర్రగొండపాలెం మండలం, కొలుకుల పంచాయతీ గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ లో 14 సంవత్సరాలుగా చంటి షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తూ ఉన్నారన్నారు .మార్చి నెల 20వ తేదీ ఎర్రగొండపాలెం సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో భార్య మార్తమ్మ, ముగ్గురు చిన్న పిల్లలతో ఆకుటుంబం వీధిన పడిందన్నారు. మానవతా దృక్పథంతో చంటి కుటుంబానికి న్యాయం చేయాలని, సుజన్ మాదిగ కలెక్టర్ ని కోరారు. చంటి కుటుంబానికి న్యాయం చేయాలని, అదే విధంగా భార్యకి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, ముగ్గురు చిన్నపిల్లలకు గురుకుల పాఠశాలలో ప్రభుత్వమే చదువు చెప్పించాలని, దీంతోపాటుగా నాలుగు సెంట్లు ఇంటి స్థలాన్ని ఇవ్వాలని సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్‌కుమార్, పత్రా బంగారం,వంశీ,మంద ఆశీర్వాదం, మంద జాన్, సుధాకర్, వెలివేల చిన్నయ్య, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ 'మీకోసం'లో కాటమాల వినతి



కంభం, మేజర్‌న్యూస్ : షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కాటమల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. కంభం మండలం తురిమెళ్ళ గ్రామంలో 1978వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం అక్కడ ఉన్న పేద ఎస్సీలకు భూమి కొని 48 ప్లాట్లు మంజూరు చేయడం జరిగింది ఆ ప్లాట్లకు పట్టాలు కూడా ఇవ్వడం జరిగింది. ఆ ప్లాట్లలో 41 నెంబర్ గల ప్లాటును కమ్యూనిటీ పర్పస్ కింద కేటాయించారు ఆ ప్లాట్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టుకోవాలని అక్కడ ఉన్న ఎస్సీలు 2020 సంవత్సరములో దిమ్మగట్టి అంబేద్కర్ ఫోటో పెట్టి సందర్భాన్ని బట్టి నివాళు లర్పించుకొనుచున్నారు ఈ తరుణంలో అక్కడ ఉన్న బీసీ కులానికి చెందిన చల్ల వెంకటమ్మ భర్త సుబ్బయ్య అక్రమంగా ఆ స్థలమును కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్న సందర్భంలో అక్కడ ఉన్న ఎస్సీలు అడ్డుకోవడం జరిగిందని. ఈ సందర్భంలో చిట్లూరు ఏలియా, డి. యోబు నేషనల్ క్రిస్టియన్ బాపట్ల ప్రకాశం జిల్లాల అధ్యక్షులు వేసిపోగు బాలు, స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజర్స్ ఆదిమానపు అనిల్, భరత్, కమిటీ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు.

# గర్భిణీలకు పరీక్షలు నిర్వహించండి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గర్భినులకు పరీక్షలు నిర్వహించాలని మారెళ్ల పి.హెచ్.సి వైద్యధికారి డాక్టర్ మధుశంకర్ కోరారు. పిహెచ్సి మారేళ్లలో సమావేశ మందిరంలో ఆరోగ్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ స్టాఫ్‌కు సమావేశాన్ని నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ బి మధు శంకర్ మాట్లాడుతూ ముఖ్యంగా హెచ్ ఎం ఐ ఎస్ అనే ప్రోగ్రాం పైన శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ కూడా వేసవికాలంలో పాటించవలసిన జాగ్రత్తలను వడదెబ్బ వేడిదెబ్బ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి గర్భవతికి కూడా బీపీ షుగర్ ఆల్బుమిన్ పరీక్షలను చేయాలని ఆదేశించారు. గర్భవతిలో వచ్చేటువంటి హైరిస్క్ లక్షణాలను గుర్తించి వారికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు ఈ సమావేశంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి. వెంకటరావు, హెల్త్ ఎడ్యుకేటర్ కేవీ రాజు హెల్త్ సూపర్వైజర్స్ సిహెచ్ నాగేశ్వరావు ఏ. అంజమ్మ, గ్రామాల్లో పనిచేయు ఆరోగ్య కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పురస్కారాలు



వేటపాలెం, మేజర్‌న్యూస్ : బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం, దేవల మనుబ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో వేటపాలెం మండలంలోని బండ్ల బాపయ్య హిందూ హైస్కూల్, కాలేజీ, జడ్పీ హై స్కూల్ లో ఇంటర్ మరియు 10 వ తరగతిలో ఉత్తమ స్థాయిలో మార్క్స్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నగదు పురస్కారము, మెమెంటో, పుష్పగుచ్చము తో శాలువతో ఘన సన్మానం చేసి సత్కరించడంజరిగింది. చింతం జగదీష్ 452 మార్క్స్ (ఇంటర్ మొదటి సంవత్సరం) సత్రం నేహా 582 మార్కులు, 10 తరగతిలో క్లాస్ బొద్దు లక్ష్మీ తిరుపతమ్మ 578, అభినందనలు తెలియచేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు కుర్మా రాహుల్జీ అధ్యక్షులు బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం యారాసు అరుణ్ బాబు, ప్రధాన కార్యదర్శి రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి చింతా రాము, కోశాధికారి చింతం కోటి వీరయ్య, రాష్ట్ర మీడియా ప్రతినిధి నాసిక భవాని, వర శివాజీ, కన్వీనర్ గుత్తి వర ప్రసాద్ రావు, వైస్ ప్రెసిడెంట్లు జాగాబత్తుని పోతురాజు, సెక్రెటరి పిచ్చుక భార్గవ రామ్, జాయింట్ సెక్రెటరి దోగుపర్తి రాజేష్ జాయింట్ సెక్రెటరీ, అనేక మంది పెద్దలు పాల్గొన్నారు.



# బీడు భూములను గుర్తించాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్ : తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు పార్వతి అధ్యక్షతన అగ్రికల్చర్ హార్టికల్చర్, ఏపిఎన్ఆర్ఇజీఎస్ డిపార్ట్మెంట్లు కలిపి కన్వర్జేన్స్ సమావేశాన్ని నిర్వహించారు. బీడు భూములు, ఇతర బీడు భూములు సేద్య యోగ్యమైన సాగు చేయని భూమి భూములను మండలంలో ఎక్కడెక్కడ ఉన్నాయో సర్వే చేసి విలేజ్ లెవెల్ టీమ్స్ గా ఉన్నా వీఐఏ లేదా వీహెచ్ఏ, వీఆర్వోలు సహకారంతో లిస్టులు ప్రిపేర్ చేసి ఆ భూమిని మన ఉద్యాన పంటలు వేయటానికి ప్రోత్సహించడానికి ఆ భూమిని సాగు విధానంలోకి తేవడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అలాగే ఏపీవో దాసు మాట్లాడుతూ హార్టికల్చర్ ప్లాంటేషన్ కింద 25 రకాల పండ్ల మొక్కలను, మునగ, మల్లి మరియు గులాబీ మొక్కలను 100% సబ్సిడీపై ఉపాధి హామీ పథకం కింద ఇవ్వటం జరుగుతుందని ఇందులో భాగంగా వేటపాలెం మండలానికి 40 ఎకరాల టార్గెట్ ఇచ్చారని ఆసక్తి ఉన్న రైతుల పేర్లు ఇవ్వాల్సిందిగా కోరడమైనది. ఎంపీడీవో రాజేష్ బాబు మాట్లాడుతూ బీచ్ ఎదురుగా ఉన్న స్థలంలో మొక్కలు నాటించాల్సిందిగా మరియు కెనాల్ లైన్ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్, ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ కొరకు ఐడెంటిఫై చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్, సుబ్బారావుఏఈ డ్రైనేజ్, ఏ ఈ ఇరిగేషన్ లక్ష్మి, వీఏఏలు వీహెచ్ఏలు మరియు వీఆర్వోలు హాజరయ్యారు.

# వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం




దర్శి, మేజర్‌న్యూస్ : దర్శిలో వేసవి విజ్ఞాన శిబిరంను యం.ఈ.ఓలు రఘురామయ్య, ఏ. రమాదేవి, బీడీసీఎల్ నిర్వాహకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ గ్రంథాలయాలు వాటి వలన ఉపయోగాలు వేసవిలో చక్కగా గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు. ఎంఈఓ రమాదేవి మాట్లాడుతూ చక్కటి గ్రంథాలయాలను ఉపయోగించుకొని మంచి మంచి కథలు చెప్పటం చెప్పించడం చాలా ఉపయోగమని తెలియజేసినారు. వీరు మాట్లాడుతూ మేము కూడా ఈ గ్రంథాలయాల్లో చదువుకొనిఈ స్థాయిలో ఉండగలిగామని చెప్పడం జరిగింది. ఈ అవకాశం ఇచ్చిన గ్రంథపాలకులురాలు విజయ కుమారి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీడీసీఎల్ నిర్వహకులు బి.కోటయ్య, బి. చెంచలింగం, భూషణ్ రావు, బి. గోపి, టీచర్ ఆదిలక్ష్మి పాఠకులు పాల్గొన్నారు.

# మట్టి పరీక్ష మట్టి నమూనా సేకరణ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఎగువ చెర్లోపల్లి మరియు హసనాబాద్ గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు మట్టి పరీక్ష మట్టి నమూనా సేకరణ పై రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ మట్టి పరీక్ష వలన ఉపయోగాలు, మట్టి సేకరణ విధానం, భూ సారా పరీక్ష కార్డులు ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, పచ్చి రొట్ట విత్తనాలు జీలుగా, జనుము, పిల్లిపేశారా రాయితీ విత్తనాలు వాటి ఉపయోగం గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే వేసవి పంటల గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ చైతన్య కుమార్, వి.ఎస్.ఏ షేడ్రాక్ బాబు, వి.ఏ.ఏ. శివ నాయక్, రైతులు పాల్గొన్నారు.